THARANGALU DAILY NEWS
మంగళవారం, 26 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ఆర్య వైశ్య విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలి



**జఫర్గడ్ ప్రతినిధి, మే25, (తరంగాలు):**
గాయత్రి గార్డెన్స్‌లో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో జరిగిన ఆర్యవైశ్య అణిముత్యాలైన టెన్త్, ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా జనగాం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలతో పాటు విద్యార్థులకు వారి స్కిల్స్ గుర్తు చేస్తూ ప్రోత్సాహకంగా 50 మంది విద్యార్థులకు సన్మానం చేశామన్నారు. అన్ని రంగాలలో ఆర్యవైశ్య విద్యార్థులు ముందుండాలని, ప్రధానంగా విద్య రంగంలో మన పాత్ర కీలకంగా ఉండాలని, మెరిట్ సాధించిన పిల్లలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ భవిష్యత్తులో మీ గోల్ రీచ్ కావాలని అందరూ ఉన్నత పదవులు పొందాలని మన తల్లిదండ్రుల కష్టాలను గుర్తుచేస్తూ అనేక ఉన్నత చదువులు చదివి అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. జఫర్గడ్ మండల్ చెందిన 8 మంది విద్యార్థి విద్యార్థినులకు ఘనంగా సన్మానించారు.. ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చిన శ్రీ ఎలిశాల నాగారాజు జాయింట్ డైరెక్టర్, ట్రెజరీస్ ఉ అకౌంట్స్ హైదరాబాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, కోశాధికారి బిజిగం బిక్షపతి, రీజియన్ చైర్మన్ పడకండి రవీందర్, మహిళా అధ్యక్షురాలు డాక్టర్ మాదం శెట్టి వరూధిని.,గంగిశెట్టి అనూజ, జఫర్గడ్ మహిళా అధ్యక్షురాలు అంచూరి కమల,జోన్ చైర్మన్లు గందే సోమన్న, మాచెట్టి వేణుగోపాల్ ,కూరెల్లి వేద కుమార్, వాసవి సేవాదళ్ కార్యదర్శి బోనగిరి శ్రవణ్ కుమార్, జనగామ జిల్లా యూత్ సెక్రెటరీ బజ్జోరి సంతోష్ కుమార్ ,వివిధ మండలాల నుంచి వచ్చిన అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కార్యదర్శులు, ఆర్యవైశ్య మహాసభ నాయకులు, యువజన సంఘం, వీరితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ చేసిన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ



**నర్సంపేట ప్రతినిధి, మే, 25(తరంగాలు )**
నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి , ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం, పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రస్తుతం ఎండలు తీవ్ర స్థాయిలో ఉన్న నేపథ్యంలో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని, తప్పనిసరిగా బయటకు రావాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా తరచూ మంచినీరు, మజ్జిగ, జ్యూస్ వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని, చిన్నపిల్లలు మరియు వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమం పట్ల ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్న దొంతి మాధవ రెడ్డి మార్గదర్శకత్వంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి చిప్ప నాగ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంత రంజిత్, కాంగ్రెస్ నాయకులు మెరుగు కిరణ్, మేడం కుమార్, భూక్య గణేష్, చీకటి శివమణి, షాలోమ్, సాగర్, హరీష్, యువజన నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా టిడిపి ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం

- డా.వాసిరెడ్డి రామనాథం
- 27, 28న జరగనున్న మహానాడు వేదికగా సప్తపది (ఏసి) ఫంక్షన్ హాల్



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :**
తెలుగుదేశంపార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటీ సభ్యులు ముఖ్య నాయకులతో ఖమ్మం పార్లమెంట్ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది, టిడిపి పార్టీ జిల్లా నాయకత్వం కలిసి ఈ నెల జరగబోయే 27, 28, తేదీలో మహానాడు కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది, ఇట్టి కార్యక్రమం ఖమ్మం నగరంలోని సప్తపది (ఏసీ) ఫంక్షన్ హాల్ వేదిక నిర్ణయించడం జరిగింది, అనంతరం మహానాడు సమన్వయ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కన్నుల పండుగగా జరిగే మహానాడు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు,కేతినేని హరీష్, కాపా కృష్ణమోహన్, కొండబాల కర్ణాకర్, వడ్డేం విజయ్,వనమా వాసు,చేకూరి చలపతిరావు, తాతా సుధాకర్, ఆర్ ఎం వరలక్ష్మి, రామయ్య, గుత్తా సీతయ్య, మీగడ రామారావు, కాట్రం స్వామి, వాసిరెడ్డి భాస్కరరావు, మల్లెంపాటి అప్పారావు, మందడపు సుధాకర్, రావుట్ల సత్యనారాయణ, పెనుగొండ ఉపేందర్, కిలారు సురేందర్, రాయల కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## కూనూరు వేసవి క్రీడల శిక్షణ శిబిరం ముగింపు



**జఫర్గడ్ ప్రతినిధి, మే 25,(తరంగాలు):**
పీఎం కూనూరు ఉన్నత పాఠశాలలో 15 రోజులపాటు నిర్వహించిన వేసవి క్రీడల శిక్షణ శిబిరం ముగిసినట్లు ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ తెలిపారు. ముగింపు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ పర్వాజ్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కాటం దేవేంద్ర మల్లారెడ్డి విశిష్ట అతిథిగా మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి హాజరైనారు. స్థానిక సర్పంచ్ దేవేంద్ర మల్లారెడ్డి మాట్లాడుతూ వేసవిలో పిల్లలు సమయం వృధా చేయకుండా క్రీడలపై మక్కువతో తమకు నచ్చిన ఆటలు ఆడుకొని ఆరోగ్యం ఆనందం పొందడం తీరు బాగుందని కొనియాడారు. జఫర్గడ్ మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ కూనూరు గ్రామం విద్యతో పాటు క్రీడారంగంలో కూడా ముందు వరుసలో ఉందని అందుకు రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆడిన క్రీడాకారులు ఎంతోమంది నిదర్శనం అని తెలిపారు. సమస్త క్రీడా వసతులు కలిగిన విద్యా సంస్థల్లో మాత్రమే చేరాలని తద్వారా క్రీడల్లో మీ కెరీర్ కొనసాగించవచ్చునని, విద్యను క్రీడలను బ్యాలెన్స్ చేసుకునే ముందుకు కొనసాగాలని అందుకు తగు ప్రోత్సాహం శిక్షణ ఇస్తున్న హెడ్మాస్టర్ పర్వాజ్ ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ లను, సమ్మర్ క్యాంప్ ఇన్స్ట్రక్టర్స్ చందా సాంబరాజు, విజయ్ కుమార్ లను విద్యాధికారి రాఘవ నందన్ రెడ్డి అభినందించారు. తదనంతరం పదవ తరగతి వార్షిక పరీక్షల్లో జాతీయస్థాయి క్రీడాకారులైన పూజ శ్రీ 559 మార్కులు, రిషిత కు 554 మార్కులు సాధించిన సందర్భంగా గ్రామ సర్పంచ్ కాటం దేవేంద్ర మల్లారెడ్డి, ఎంఈఓ రఘునందన్ రెడ్డి, వారిని శాలువాతో సత్కరించారు. హెడ్మాస్టర్ పర్వాజ్ మాట్లాడుతూ ఏం శ్రీ పాఠశాలలో సమ్మర్ల క్యాంపు నిర్వహించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం లో భాగంగా క్రీడా విద్యార్థులకు మంచి శిక్షణతో పాటు ప్రతిరోజు అల్పాహారం అందించడం జరిగిందని ఆయన తెలిపారు. కూనూరు పాఠశాల నుండి జనగామ జిల్లా స్థాయిలో 50 మంది విద్యార్థులు, రాష్ట్రస్థాయిలో 25 మంది విద్యార్థులు, జాతీయస్థాయిలో ఇద్దరు విద్యార్థుల చొప్పున పాఠశాల నుండి వివిధ క్రీడల్లో పాల్గొని పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారని ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్ సాయికుమార్, ఇన్స్ట్రక్టర్ సాంబరాజులను అభినందించారు. గ్రామ సెక్రెటరీ శ్రీకాంత్ వార్డు సభ్యులు చందు, జఫర్గడ్ మండల ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పల్లె రాజిరెడ్డి గ్రామస్తులు క్రీడాకారులు తదితరులు క్రీడ ముగింపు సమావేశానికి హాజరైనారని ఫిజికల్ డైరెక్టర్ ఆకుల సాయికుమార్ తెలిపారు

## దొంగతనాలపై ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన

- కమిషనర్ ఆఫ్ పోలీస్- సన్ ప్రీత్ సింగ్ (ఐపీఎస్)
- నిత్యం జరుగుతున్న దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- ఎస్సై - జి. రామ్మోహన్
- సర్పంచ్-దాసరి రమేష్

**నర్సంపేట ప్రతినిధి, మే:25( తరంగాలు)**
నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలం పరిధిలో నిత్యం జరుగుతున్న దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై జి. రామ్మోహన్, స్థానిక సర్పంచ్ దాసరి రమేష్ అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పలు సూచనలు చేశారు. వేసవికాలంలో ప్రజలు ఆరుబయట నిద్రించే సందర్భాలు ఎక్కువగా ఉండటంతో దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లు, వాహన చోరీలు జరిగే అవకాశాలు అధికమని కావున ప్రజలు ఇంటి బయట నిద్రించే సమయంలో బంగారు ఆభరణాలు ధరించకుండా, మొబైల్ ఫోన్లు, నగదు, విలువైన వస్తువులను బయట ఉంచకుండా, ఇంటి తలుపులు, కిటికీలు, గేట్లు తప్పనిసరిగా లాక్ చేసుకోవాలని, ద్విచక్ర వాహనాలకు లాక్ చేసి సురక్షిత ప్రదేశంలో పార్క్ చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, రాత్రి సమయంలో అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వవద్దని, మహిళలు, వృద్ధులు ఒంటరిగా బయట నిద్రించకుండా జాగ్రత్త పడాలని, ఇంటి పరిసరాల్లో తగినంత లైటింగ్ ఏర్పాటు చేసుకోవాలని, అపరిచిత వ్యక్తులు ఇళ్ల పరిసరాల్లో తిరిగితే వారి వివరాలు గమనించాలని, ఇంట్లో మహిళలు మాత్రమే ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని, పొరుగు వారితో కలిసి రాత్రి సమయంలో భద్రత చర్యలు చేపట్టాలని, విలువైన బంగారం, నగదు ఇంట్లో కాకుండా బ్యాంకు లాకర్ లో భద్రపరుచుకోవాలని, రాత్రి వేళల్లో గట్టిగా అరుపులు, అనుమానాస్పద శబ్దాలు వినిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా పరిశీలించాలని అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్ 100 కు సమాచారం లేదా సమీప పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని తెలిపారు.






## ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలే ప్రభుత్వాన్ని నియంత్రిస్తున్నాయి



- కాంపాటి పృథ్వీ, పిడిఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు

**ఇల్లందు ప్రతినిధి మే 25, ( తరంగాలు):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని కొమరారం లో నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్యాసంస్థలు తమ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నా అధికారులకు ఏమాత్రం పట్టింపు లేదని పి.డి యస్.యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు యదళ్ళపల్లి సావిత్రి, పి.వై.ఎల్ కొమరారం గ్రామ నాయకులు బాదావత్ రమేష్ అన్నారు. విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారంగా మార్చుతున్న నేపథ్యంలో, వెంటనే ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పి.డి.ఎస్.యూ, పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు సంఘాల ఆధ్వర్యంలో కొమరారంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమానికి నాయకులు వెలుగు శాంతారావు అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడాతూ, అధికారంలో ఉన్న ప్రభుత్వాలు శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలు ఇచ్చే ఎలక్ట్రోరల్ బాండ్స్ కు అలవాటు పడ్డాయని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల నుండి కోట్ల రూపాయల ఫండ్స్ వసూలు చేస్తున్నాయని, ఈ క్రమంలోనే ఫీజులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలే ప్రభుత్వాన్ని నియంత్రిస్తున్నాయని అన్నారు, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలు ప్రతి ఏటా ఇష్టారాజ్యంగా 25 నుంచి 50 శాతం ఫీజులు పెంచుతున్నాయని, జిల్లా, ప్రాంతీయ స్థాయిలో ఎంఈఓ లు, డిఈ వోలు, ఆర్ జేడీలు ప్రైవేటు విద్యాసంస్థలకు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇస్తూ ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముకాస్తున్నారు అని అన్నారు. ఫీజులు పెంచాలంటే తల్లిదండ్రుల అనుమతి తీసుకోవాలని, భవిష్యత్తులో తల్లిదండ్రులకు, తల్లిదండ్రుల కమిటీలకు చట్టబద్ధమైన హక్కులు కల్పించి, చట్టం చేసి వారి అభిప్రాయాలు సేకరించాకే ఫీజులు పెంచే వెసులుబాటు కల్పించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచుతూ తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారానికి గురి చేస్తున్నాయని పిడిఎస్ యూ, పి వై ఎల్, పి ఓ డబ్ల్యు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఫీజు నియంత్రణ కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ జిల్లా అధ్యక్షులు బుర్ర రాఘవులు, సీపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొమరారం గ్రామ సీనియర్ నాయకులు చిర్ర కృష్ణ, పి వై ఎల్ నాయకులు కోటి బండారి సత్యం, సీతాఫలప చార్లెస్, వెంకన్న, ఓ డబ్లు నాయకులు ముత్తక్క, యమున, కృష్ణవేణి, పి డి యస్ యూ నాయకులు చందావత్ శ్రావణ్, మాస్ లైన్ నాయకులు చొప్పదండి రాములు, భూక్య పాష, మంగు,సమ్మయ్య, కాంపాటి జగ్గులు, కాంపాటి వెంకన్న, తనకం సత్యం తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం రూరల్‌లో భారీ అగ్నిప్రమాదం

- 10 ఎకరాల పామాయిల్ తోట దగ్ధం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :**
ఖమ్మం రూరల్ మండలంలోని గొల్లపాడు గ్రామంలో సోమవారం జరిగిన అగ్ని ప్రమాదంలో సుమారు 10 ఎకరాల పామాయిల్ తోట పూర్తిగా మంటల్లో కాలిపోయింది. ఈ ఘటనలో రైతులు తీవ్రంగా నష్టపోయారు. బాధిత రైతులు షాబాద్ శ్రీనివాస్ రెడ్డి, షాబాద్ హనుమంతు రెడ్డి, మద్ది మల్లారెడ్డి లకు చెందిన పామాయిల్ తోటలు అగ్నికి ఆహుతయ్యాయి. చేతికొచ్చిన పంట పూర్తిగా బూడిదై పోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది రైతుల మోటార్లు, స్టార్టర్లు, పైపులు కూడా మంటల్లో కాలిపోయాయని తెలిపారు. భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతులు కోరారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన పామాయిల్ తోటలను ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి పరిశీలించారు.

## మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎండీ. రియాజ్ ఖాన్ నియామకం

- రాబోయే రోజుల్లో యువతను పార్టీ వైపు ఆకర్షితులయ్యేలా చేస్తా..
- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తా: ఎండీ. రియాజ్ ఖాన్.



**కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 25, తరంగాలు:**
కేసముద్రం మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎండీ.రియాజ్ ఖాన్ ను నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ లో ఈ మేరకు సోమవారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్, జిల్లా ఇన్చార్జి భూక్య వెంకటేష్ లు ఈ ఉత్తర్వులను ఎండి.రియాజ్ ఖాన్ కు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకమైన ఎండి రియాజ్ ఖాన్ మాట్లాడుతూ తన నియామకానికి కృషిచేసి సహకరించిన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, డిసిసి అధ్యక్షురాలు భూక్య ఉమ, డిసిసి మాజీ అధ్యక్షులు జె.భరత్ చందర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, జిల్లా ఇన్చార్జి భూక్య వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కంకర అయ్యప్ప రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, డిసిసి అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, ఆర్టిఏ సభ్యులు రావుల మురళి, మునిసిపల్ చైర్ పర్సన్ బానోతు సునీత వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి మహేందర్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కేసముద్రం మున్సిపల్ పరిధిలో యూత్ కాంగ్రెస్ ను బలోపేతం చేసి రాబోయే రోజుల్లో మరింత మంది యువకులు పార్టీ వైపునకు ఆకర్షితులయ్యేలా చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యూత్ కాంగ్రెస్ ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్తానని చెప్పారు.

## లాయర్ హత్యను ఖండించిన ఇల్లందు బార్ అసోసియేషన్



**ఇల్లందు ప్రతినిధి మే 25,( తరంగాలు) :**
ఈరోజు ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరణ చేశారు. తెలంగాణ హైకోర్టు సీనియర్ న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ (63) హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో కారుతో ఢీకొట్టి దారుణంగా హత్యకు గురయ్యారు. ఈ ఘోర ఘటన మే 23 శనివారం నాడు చోటుచేసుకుంది.పక్కా ప్లాన్ ప్రకారం దుండగులు ఉదయం నుంచే లాయర్ ఇంటి సమీపంలో మాటు వేసి, రెక్కీనిర్వహించారు. ఖాజా మొయినుద్దీన్ తన ఇంటి బయట కారు ఎక్కుతున్న సమయంలో, నెంబర్ ప్లేట్ లేని స్కార్పియో కారుతో నిందితులు ఆయన్ను బలంగా ఢీకొట్టగా తీవ్ర గాయాలపాలైన ఆయన్ను వెంటనే ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారని తెలిపారు. హత్యకు గల కారణాలు ఆరోపణలు వక్ఫ్ బోర్డు భూముల వివాదం కబ్జాకు గురవుతున్న వక్ఫ్ బోర్డు ఆస్తులు, భూముల రక్షణ కోసం ఖాజా మొయినుద్దీన్ దశాబ్దాలుగా కోర్టులలో చట్టపరమైన పోరాటం చేస్తున్నారు అని ఈ భూ వివాదాలే హత్యకు ప్రధాన కారణమని తెలిపారు. ఇల్లందు బార్ అసోసియేషన్ డిమాండ్ ఈ దారుణ హత్యను నిరసిస్తూ, కేసునులోతుగా విచారించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్ ) ఏర్పాటు చేయాలని కోరారు.హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ వారు కూడా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌కు లేఖ రాసారు . ఖాజా మొయినుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఇల్లందు బార్ అసోసియేషన్ న్యాయవాదులు మౌనం పాటించారు.

### విద్యను వ్యాపారమయం చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్, విద్యాసంస్థలను

# ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిర్మూలించాలి

- ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల నియంత్రణపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలి
- ఫీజుల నియంత్రణ చట్టాన్ని రూపొందించాలి.
- ఖమ్మం అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి పి.డి.ఎస్.యు సంఘం వినతి పత్రం



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల పోటీ ప్రపంచాన్ని నిర్వహిస్తూ విచ్చలవిడిగా కార్పొరేట్,ప్రైవేట్ విద్యా సంస్థలు విస్తరిస్తూ విద్యను వ్యాపారమయం చేస్తున్నాయి. విద్యా వ్యవస్థను ఒక వ్యాపారంగా మారుస్తూ ప్రైవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నాయి. విచ్చలవిడిగా ఫీజులు దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేటు విద్యాసంస్థలను ప్రభుత్వం కట్టుదిట్టంగా అరికట్టాలి. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థల కంటే ప్రైవేటు విద్యాసంస్థలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. ప్రభుత్వం దగ్గర నుండి ఎటువంటి ఫీజుల నియంత్రణ లేకపోవడం వల్ల విచ్చలివిడిగా విద్యార్థుల్ని లక్ష్యంగా వాళ్ళ తల్లిదండ్రుల దగ్గర డబ్బులు దండుకుంటున్నాయి. విద్యాసంస్థలకు ప్రోగ్రామి, కరుకులం లాంటి వివిధ రకాల పేర్లు పెట్టి ఫీజుల దోపిడీకి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పాల్పడు తున్నాయి. అడ్మిషన్ ఫీజుల పేరుతోటి, బుక్స్, యూనిఫార్మ్స్, ఐడెంటి కార్డు మరియు వివిధ రకాల పేరుతో ఫీజుల వసులకు పాల్పడు తున్నారు.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను ఉన్నతవైపుగా మారుస్తా అని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజుల నియంత్రణపై ఒక చట్టాన్ని రూపొందించి ప్రతి విద్యా సంస్థల్లో వాటిని పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురావాలి. అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలపై చర్యలు ఉక్కు పాదం మోపుతూ, అతిగా ఫీజుల వస్తువుల పైన ఎటువంటి భయం లేకుండా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని. వాటి గుర్తింపులను రద్దు చేయడానికి కూడా ప్రభుత్వ వెనకాడకూడదని. ఫీజులను నియంత్రిస్తూ అందరికీ సమానమైన విద్యను అందజేసే వైపుగా ప్రభుత్వం ఆలోచించాలని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఫీజుల భారాన్ని ప్రభుత్వం తగ్గించాలి. ఫీజుల నియంత్రణ చట్టాన్ని ప్రభుత్వం తప్పక రూపొందించాలి వాటిని త్వరగా అమలు చేసి తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థకు విద్యార్థులకు సహకరించాలని.. కోరుతూ పిడిఎస్యు విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు ఖమ్మం అడిషనల్ కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి గారికి వినతి పత్రం అందజేసిన పిడిఎస్యు నాయకులు.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు.

## 27న మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుని ప్రమాణ స్వీకారం

- కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు



**ఇల్లందు ప్రతినిధి మే 25, ( తరంగాలు):**
ఈనెల 27 బుధవారం రోజు ఉదయం 9 గంటలకు ముచ్చర్ల గ్రామంలోని వెంకటలక్ష్మి కళ్యాణమండపంలో కామేపల్లి మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కి మండలానికి చెందిన నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ లో ప్రాతినిధ్యం వహిస్తున్న నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల చేత సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కోరం కనకయ్య,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, జిల్లా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొంటున్నారని, కావున మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, సర్పంచులు ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు భారీగా పాల్గొనవలసిందిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్ ఏపూరి మహేందర్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం తోటకూరి శివయ్య, ధనియాకుల హనుమంతరావు పిలుపునిచ్చారు. సోమవారం నాడు పండితాపురం గ్రామంలో జరిగిన పాత్రికేయులు సమావేశంలో వారు మాట్లాడుతూ, ఇటీవల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ప్రకటించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ, మండల అధ్యక్షుల నియామకంలో కామేపల్లి మండల అధ్యక్షుడిగా గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీగా షేక్ ఫతే మహమ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఆరెం రవి, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ సెక్రటరీగా సుంకరెడ్డి దామోదర రెడ్డి నియమించ బడినందులకు సన్మాన సత్కార కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, దీనికి ముఖ్య అతిథులుగా ఎంపీ పోరిక బలరాం నాయక్, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తదితర జిల్లా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు ఉప్పుగండ్ల వీరభద్రరావు, ప్రసాద్, నాగేంద్రబాబు,రాములు, విన్ని బాబు, వీరన్న, సాయన్న, లక్ష్మీనారాయణ, భీముడు, బావ్ సింగ్ విట్టల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పరిధిలో పోషణ్ పఖ్వాడా పోషకాహార పక్షోత్సవాలు



**జఫర్గడ్ ప్రతినిధి, మే 25,(తరంగాలు):**
రఘునాథపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో "పోషణ్ పఖ్వాడా" పోషకాహార పక్షోత్సవాలు నిర్వహణ గ్రామ ప్రజలకు, తల్లులకు సోదరీమణులకు,?మన భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోషణ్ అభియాన్ పథకంలో భాగంగా, గ్రామ పంచాయతీ పరిధిలో పోషణ్ పఖ్వాడా పోషకాహార పక్షోత్సవాలు నిర్వహించ బోతున్నామని తెలియ జేయడానికి నేను ఎంతగానో సంతోషి స్తున్నాను. గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిశోర బాలికలు అడోలసెంట్ గర్ల్స్ 6 సంవత్సరాల లోపు పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఒక బిడ్డ పుట్టిన మొదటి 1000 రోజులు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు అత్యంత కీలకం. ఈ సమయంలో సరైన పోషకాహారం అందించడం మన అందరి బాధ్యత. ఈ పక్షోత్సవాల సందర్భంగా మన గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా కింది ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వహించబడతాయి.
పిల్లల ఎదుగుదల పర్యవేక్షణ: 6 ఏళ్ల రఘునాథపల్లిలోపు పిల్లల బరువు, ఎత్తులను కొలిచి వారి ఆరోగ్యాన్ని పరిశీలించడం.ఆరోగ్య అవగాహన సదస్సులు గర్భిణీలు, తల్లులకు స్థానికంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించడం. రక్తహీనత నివారణ: కిశోర బాలికలు మరియు మహిళల్లో రక్తహీనతను తగ్గించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన. పరిశుభ్రత - ఆరోగ్యం: సురక్షితమైన తాగునీరు, చేతులు కడుక్కోవడం మరియు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించడం.గ్రామస్థులకు నా విన్నపం మన గ్రామాన్ని అపోషిత గ్రామ పంచాయతీ" గా మార్చడానికి ఇదొక గొప్ప అవకాశం. కావున, గ్రామంలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల తల్లులు, యువతులు అందరూ తప్పకుండా ఈ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుతున్నాను. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు ఏఎన్ఎం ల సూచనలను పాటించి మీ పిల్లల భవిష్యత్తుకు ఆరోగ్యకరమైన పునాది వేయండి. "ఆరోగ్యకరమైన బాల్యమే - మన గ్రామ ప్రగతి"

## మీడియేషన్ న్యాయవాది మల్లారెడ్డికి గుర్తింపు ధ్రువపత్రం



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,మే.25, తరంగాలు:**
మధ్య వర్తిత్వం ద్వారా 10 కేసులను పరిష్కరించిన నేపథ్యంలో మహబూబాబాద్ మీడియేషన్ న్యాయవాది వై. చెన్న మల్లారెడ్డి కి సుప్రీం కోర్టు మీడియేషన్, కన్సిలియేషన్ ప్రాజెక్ట్ కమిటీ గుర్తింపు ధ్రువపత్రం జారీ చేసింది.10 కేసులను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించిన తరువాతే మధ్యవర్తిత్వ న్యాయవాదికి ఈ పత్రాన్ని జారీ చేస్తారు. ఈ ఘనత సాధించిన మల్లారెడ్డి కి సోమవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మొహమ్మద్ అబ్దుల్ రఫీ ధ్రువీకరణ పత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ మధ్యవర్తిత్వము లేదా లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీమార్గంలో పరిష్కరించ బడినట్లయితే ఇరుపక్షాలు కేసు గెలిచినట్లేనని ఈ విధంగా రాజీ దిశగా ఇరుపక్షాలని ప్రోత్సహించటంలో శిక్షణ పొందిన మధ్యవర్తులు చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మధ్యవర్తిత్వ న్యాయవాదులు మల్లారెడ్డి, బి కృష్ణ, బి. శ్రీనివాస్, టి. సైదులు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య గ్రామ మహిళా సంఘం నూతన బిల్డింగ్‌కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్



**మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే.25, తరంగాలు:**
మహబూబాబాద్ మండల కేంద్రంలోని పర్వతగిరి గ్రామంలో చైతన్య గ్రామ మహిళా సంఘం నూతన వివో బిల్లింగ్ శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్.ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలను అభివృద్ధి పదంలో నడిపించడానికి గాను అదేవిధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే విధంగా అడుగులు వేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు మొట్టమొదట ప్రాధాన్యత ఇస్తూ మహిళలకు వడ్డీ లేని రుణాలనిస్తూ ముందుకు వారిని నడిపిస్తూ ప్రోత్సహి స్తున్నటువంటి ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనే కొనియాడారు.ఈ కార్యక్రమంలో పర్వతగిరి గ్రామ సర్పంచ్ చల్ల అనిత వెంకటేశ్వర్లు , ఉప సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు మెంబర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత ప్రభుత్వ అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూల్‌లో జర జాగ్రత్త

**మే.25, తరంగాలు:**



ఎండల్లో హాయ్ హాయ్ అంటూ కేరింతలు కొడుతూ పిల్లలు స్విమ్మింగ్ పూల్స్‌కి వెళు తున్నారు. స్విమ్మింగ్ సంతోషమే కాదు ఏదైనా ప్రమాదంలో ప్రాణాలు కాపాడుకునే నైపుణ్యం కూడా. కాబట్టి పిల్లలకు స్విమ్మింగ్ నేర్పించాలి. పట్టణాల్లో చాలాచోట్ల స్విమ్మింగ్ నేర్పించే బోర్డులు కనిపిస్తున్నాయి. పల్లెల్లో చెరువులు, బావుల్లో ఈత కొట్టేందుకు పిల్లలు ఇష్టపడుతుంటారు. పిల్లలకు స్విమ్మింగ్ మనోల్లాసంతోపాటు శరీర దారుఢ్యాన్నీ పెంచుతుంది. అయితే ఈ సందర్భంలోనూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు కొందరు. కాబట్టి తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలకు కొన్ని మెలకువలు నేర్పాలి. అప్పుడే ప్రమాదాలు జరగవు, అనారోగ్య సమస్యలు రావు. బాల్యంలో ఎక్కువమంది ఎదుర్కొనే ప్రమాదాల్లో ఊపిరితిత్తుల్లోకి నీళ్లు పోవడం ఒకటి. చిన్న పిల్లలు టబ్బుల్లో, స్విమ్మింగ్ పూల్‌లో ఒక్కోసారి మునిగిపోతారు. ఆ సందర్భంలో లైఫ్ రిస్క్‌ని ఎదుర్కొంటారు. పిల్లలు ఎదుర్కొనే ప్రాణాంతకమైన సమస్యల్లో ఇదీ ఒకటి. కాబట్టి పెద్దల పర్యవేక్షణ లేకుండా పిల్లలను స్విమ్మింగ్‌కి అనుమతించొద్దు. పిల్లలు ఈదుతున్నంత సేపూ పెద్దవాళ్లు గమనిస్తూనే ఉండాలి. కొంత సమయం ఈదగలుగుతున్నారని వారిని ఒంటరిగా వదలిపెట్టొద్దు. స్విమ్మింగ్ నేర్చుకోవడానికి వయో పరిమితి ఉంది. మూడు నుంచి నాలుగు ఏళ్ల వయసు పిల్లలు ఈత నేర్చుకోవచ్చు. అంతకంటే చిన్న వయసు పిల్లలకు చెప్పినా ఈదడం నేర్చుకోలేరు. కాబట్టి ప్రమాదాల బారినపడతారు. పిల్లలు పొరపాటున నీళ్లలో మునిగితే.. వాళ్లకు తక్షణ సాయం అందించాలి. సీపీఆర్ చేయడం వచ్చిన వాళ్లు అందుబాటులో ఉన్న స్విమ్మింగ్ పూల్‌లోనే ఈతకు పంపాలి. కొత్తగా నేర్చుకునే పిల్లలకు ఫ్లోటర్ సపోర్ట్ ఉంటే మంచిది. 'ఫ్లోటర్ సపోర్ట్ ఉంది కదా' అని వాళ్లను వదిలేయొద్దు. అయినా సరే పెద్దల పర్యవేక్షణ అవసరం. నియాన్ కలర్ దుస్తులు, క్యాప్ ఉంటే ప్రమాదవశాత్తు పిల్లలు నీళ్లలో మునిగితే త్వరగా వాళ్లను గుర్తించవచ్చు. జలుబు,దగ్గు, జ్వరం, వాపులు ఉంటే పిల్లలను స్విమ్మింగ్‌కి పంపకూడదు. సాధారణంగా ఈత కొలనులో ఎక్కువ సేపు గడపడం వల్ల పిల్లలకు గ్యాస్ట్రో ఎంటరైటిస్, ఎడినోవైరస్ ఇన్‌ఫెక్షన్, గొంతు నొప్పి, గొంతు వాపు, చెవి ఇన్‌ఫెక్షన్ తలెత్తవచ్చు. క్లోరిన్ కలిసిన నీళ్లలో ఈదడం వల్ల చర్మంపై అలర్జీ వల్ల దద్దుర్లు వస్తాయి. ఇతర స్విమ్మర్ల నుంచి కూడా కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్‌లు సోకవచ్చు. ఈదేప్పుడు నీళ్లు ముక్కులోకి పోతే నిమోనియా రావొచ్చు. స్విమ్మింగ్‌కి వెళ్లేముందు, అయ్యాక స్నానం చేయడం మర్చిపోవద్దు. స్విమ్మింగ్ అయిపోయిన తర్వాత చెవుల్లోని తేమ త్వరగా ఆరేలా చూసుకోవాలి. ఎక్కువసేపు తేమ ఉంటే ఇన్‌ఫెక్షన్ వస్తుంది. ఈత వల్ల శరీరం నీటిని కోల్పోతుంది. కాబట్టి తగినన్ని నీళ్లు తాగాలి.

## జంక్‌తున్న మెదడు!



**మే.25, తరంగాలు:**
'జంక్ ఫుడ్'కు మనిషి మెదడు జంకిపోతున్నది. అధిక కొవ్వు, చక్కెరలతో నిండిన అనారోగ్యకరమైన ఆహారం.. మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఐర్లాండ్‌కు చెందిన యూనివర్సిటీ కాలేజ్ కార్క్ శాస్త్రవేత్తలు తాజాగా చేపట్టిన పరిశోధన.. ఈ విషయాలను తేల్చింది. ఇందుకు సంబంధించిన వివరాలను ప్రఖ్యాత సైన్స్ జర్నల్ 'నేచర్ కమ్యూనికేషన్స్' ప్రచురించింది. ఈ సర్వే వివరాల ప్రకారం.. చిన్నతనంలో అధికంగా జంక్‌ఫుడ్ తినేవారిలో మెదడు ఆరోగ్యం దెబ్బతింటున్నది. వారు భవిష్యత్తులో ఆరోగ్యకరమైన ఆహారానికి మారినప్పటికీ.. అప్పటికే మెదడుకు జరిగిన నష్టం పూడ్చలేమని పరిశోధకుల మాట. బాల్యంలో అధిక కేలరీలతో నిండిన, పోషకాలు లేని జంక్‌ఫుడ్ తీసుకోవడం వల్ల.. ఆకలిని, తినే అలవాట్లను నియంత్రించే మెదడులోని 'హైపోథాలమస్' భాగం దెబ్బతింటుంది. ఈ మార్పుల వల్ల భవిష్యత్తులోనూ మరింత కొవ్వు, చక్కెరలు ఉన్న ఆహారాన్నే కోరుకునేలా మెదడు రూపాంతరం చెందుతుంది. ఈ అధ్యయనంలో శాస్త్రవేత్తలు మరో ఆందోళనకర విషయాన్ని గుర్తించారు. పెద్దయ్యాక పౌష్టికాహారానికి మారినప్పుడు శరీర బరువు సాధారణ స్థితికి వచ్చినప్పటికీ.. మెదడులోని ఆకలి నియంత్రణ వ్యవస్థ మాత్రం పాత అలవాట్ల ప్రభావం నుంచి పూర్తిగా కోలుకోకపోవడం కనుగొన్నారు. అంటే, మెదడుపై జంక్‌ఫుడ్ ప్రభావం 'నిగూఢంగా' కొనసాగుతూనే ఉంటుందని వారు చెబుతున్నారు. అందుకే, చిన్న వయసులో ఏం తింటున్నారనేది చాలా ముఖ్యమనీ, బాల్యంలో తప్పుడు ఆహారపు అలవాట్లు భవిష్యత్తులో దీర్ఘకాలిక ప్రభావం చూపుతాయని పేర్కొంటున్నారు.

### పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా

## 21 మండలాల ఇంచార్జీ - కోఇంచార్జీల నియామకం

- **జాతి బిడ్డల భవిష్యత్తు మన బాధ్యత మన ఉద్యమం**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :**
ఖమ్మం : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా 21 మండలాలకు ఇంచార్జ్ కో ఇన్చార్జిలను నియమించారు.నిరక్షరాస్యులైన జాతి ప్రజలకు విద్యా ప్రాముఖ్యతను వివరిద్దాం. జాతి బిడ్డలను చదివిద్దాం విద్యా ఉద్యోగాల్లో వర్గీకరణ ఫలాలు జాతి బిడ్డలు అందుకునే విధంగా నైపుణ్యం పెంచాలి. గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల నిర్మాణాల చేపడదాం. జులై 7న 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిద్దాం. 40 రోజుల పాటు విద్యా ప్రాముఖ్యత మాసాలుగా భావించి ఎమ్మార్పీఎస్ శ్రేణులు గ్రామాలకు తరలాలి.కమిటీల నిర్మాణం, ఉద్యమ కార్యాచరరణ విజయవంతం కోసం పనిచేయాలి.ఖమ్మం జిల్లా, నియోజకవర్గ ఇన్చార్జ్ కందికట్ల విజయ్ మాదిగ 1 ఖమ్మం నగర ఇంచార్జ్ తూరుగంటి రాము మాదిగ, కో ఇన్చార్జ్ బాకీ శ్రీను మాదిగ. 2 రఘునాథపాలెం మండలం ఇంచార్జ్ తోళ్ల వెంకన్న మాదిగ.పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ తూరుగంటి అంజయ్య మాదిగ ఎం ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు.3. నేలకొండపల్లి మండలం ఇంచార్జ్ తోళ్ల సురేష్ మాదిగ కో ఇన్చార్జ్ మాదాసు వెంకన్న మాదిగ, 4. కూసుమంచి మండలం ఇంచార్జ్ చింతిరాల నాగభూషణం మాదిగ కో ఇన్చార్జ్ పులిపాటి వెంకన్న మాదిగ, 5. తిరుమలాయపాలెం మండలం ఇంచార్జ్ గోవింద సురేష్ మాదిగ ,6. ఖమ్మం రూరల్ మండలం ఇంచార్జ్ గాజుల నరసింహారావు మాదిగ కో ఇన్చార్జ్ బొందయ్య మాదిగ, మధిర నియోజకవర్గం ఇంచార్జ్ కూరపాటి సునీల్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు , 7. ఎర్రుపాలెం మండలం ఇంచార్జి చిలక నాగరాజ్ మాదిగ కో ఇంచార్జ్ గట్టిగుండె కిషోర్ మాదిగ, 8. మధిర మండల ఇంచార్జ్ కోట హనుమంతు మాదిగ కో ఇంచార్జ్ పార్షపు ఇనోకా మాదిగ, 9. బోనకల్లు మండలం ఇంచార్జ్ ఊటుకూరు రత్నాకర్ మాదిగ , 10. చింతకాని మండల ఇంచార్జ్ పగిడిపల్లి రవీందర్ మాదిగ , 11. ముదిగొండ మండల ఇంచార్జ్ లంజపల్లి భద్రం మాదిగ కో ఇంచార్జ్ పడిశాల నాగేశ్వరరావు మాదిగ, సత్తుపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ గొల్లమండల ముత్తారావు మాదిగ, 12. వేంసూరు మండల ఇన్చార్జి కోటమర్తి బాలస్వామి మాదిగ , 13. సత్తుపల్లి మండల ఇన్చార్జి నల్లంటి అశోక్ మాదిగ , 14. పెనుబల్లి మండల ఇంచార్జ్ జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు మాదిగ , 15. కల్లూరు మండల ఇంచార్జి దారెల్లి వెంకటేశ్వర్లు మాదిగ కో ఇన్చార్జి బోల్లెపోగు కృష్ణ మాదిగ , 16. తల్లాడ మండల ఇంచార్జ్ కోట బలరాం మాదిగ కో ఇన్చార్జ్ ఎక్కిరాల నాగేశ్వరరావు మాదిగ వైరా నియోజకవర్గ ఇన్చార్జి పగిడికత్తుల ఈదయ్య మాదిగ , 17. వైరా మండల ఇంచార్జ్ కోట కోటి మాదిగ కో ఇన్చార్జ్ కారుమంచి వెంకన్న మాదిగ , 18. కొణిజర్ల మండల ఇంచార్జ్ బెల్లంకొండ రవి మాదిగ , 19. కారేపల్లి మండల ఇంచార్జ్ కనకం జనార్ధన్ మాదిగ , 20. ఏన్కూరు మండల ఇంచార్జ్ సగుర్తి శ్యామ్ మాదిగ , 21. కామేపల్లి మండల ఇంచార్జ్ జొన్నలగడ్డ మునేష్ మాదిగ, చదువు మన ఆయుధం జ్ఞానం మన శక్తి మనందరం సంఘటితం అవుదాం సమాజాన్ని మారుద్దాం. జై భీమ్ జై ఎమ్మార్పీఎస్ ఉద్యమాభినందనలతో ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా ఇంచార్జి కందికట్ల విజయ్ మాదిగ ఎం ఎస్ పి ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ , ఆదూరి రవి ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి ఉమ్మడి ఖమ్మం జిల్లా సోషల్ మీడియా కన్వీనర్, మొదలగు వారిని ఏర్పాటు చేయడం జరిగింది.

## ఆసుపత్రులల్లో, మెడికల్ కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ సూపర్వైజర్స్, కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- **టీవీవీపీ కమిషనర్ డా. అజయ్ కుమార్‌కి వినతిపత్రం**

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో :**
ఖమ్మం : మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ (రిజిస్ట్రేషన్. నం. 118/2024) ఎస్పీఎస్ ఎం ౘ హెచ్ డబ్ల్యు అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ డీఎంఈ కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రులల్లో, మెడికల్ కళాశాలల్లో పనిచేస్తున్న శానిటేషన్ ,పేషెంట్ కేర్ ,సెక్యూరిటీ సూపర్వైజర్స్ తదితర కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు .అనంతరం టీవీవీపీ కమిషనర్ డా. అజయ్ కుమార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సుదీర్ఘంగా రెండు దశాబ్దాలు కాలం పైబడి ప్రభుత్వ హాస్పిటల్లో సేవలు చేస్తున్న గుర్తింపు లేని జీవితాలు మావి . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 17,800 మంది కార్మికులు ప్రభుత్వ ఆస్పటల్ నందు శానిటేషన్ సెక్యూరిటీ సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తూ చాలీ చాలని జీతాలతో ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని దీనివల్ల కొన్ని కుటుంబాలు కూడా రోడ్డున పడ్డాయని రాష్ట్ర అధ్యక్షులు కుర్రి సైదయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పలురకాలుగా కాంట్రాక్టు /ఏజెన్సీ దారులు ఇష్టారీతిన అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు . అది కూడా రోజులు తరబడి 3 నెలలు పనిచేస్తే ఒక నెల వేతనం ఇస్తున్నారు. అట్లాగే ఇ.పి.ఎఫ్. కూడా ఇష్టారీతిన కడుతున్నారు. చాలా అసుపత్రులల్లో కార్మికులకు ఇ.పి.ఎఫ్ ౘ ఇ.ఎస్.ఐ. కట్టడం లేదు. అడిగితే ఖాతా నెంబర్లు ఇవ్వడం లేదు . అనేక అసుపత్రుల్లో జీతం ఇ.పి.ఎఫ్ & ఇ.ఎస్.ఐ. అడిగిన వారిని సదరు కాంట్రాక్టు / ఏజెన్సీ దారులు కార్మికులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి విధులకు రావద్దని హెచ్చరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.



ఆసుపత్రుల్లో సమయపాలన లేకుండా ఓవర్టైం డ్యూటీ చేయిస్తున్నారు . నెలకు మూడే డే ఆఫ్ లు ఇస్తున్నారు . కావున మా యందు దయవుంచి మా సమస్యలు పరిష్కరించాలని అన్నారు . కనీస వేతన చట్టం ప్రకారం రూ.26,000/- ల వేతనం చెల్లించాలి . ఫిక్స్ వేతనం అమలు చేయాలి . బెడ్సైడ్ కాంట్రాక్టు విధానం రద్దు చేయాలి. ఐ.హెచ్.ఎఫ్.ఎం.ఎస్. నుండి ఎ.ఎఫ్. ఎం.ఐ.ఎస్.లో విలీనం చేయాలి. ప్రమాద బీమా 10,00,000/- లు ఇవ్వాలి, ఇ.పి.ఎఫ్ లో యాజమాన్యం షేర్ ప్రభుత్వమే చెల్లించాలి . మహిళలకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా క్యాజువల్ సెలవులు ఇవ్వాలని కోరారు. కార్మికుల మీద అనునిత్యం వేధింపులు భయభ్రాంతులకు గురిచేయడం లాంటివి చేస్తే ఎస్ పి ఎస్ అసోసియేషన్ సహించదు. కార్మికుల పక్షాన ఎంత దూరం అయినా పోరాటానికి ముందుంటామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న బోస్కా నరేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఇసనపల్లి అంబేద్కర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ష జగదీష్, కమిటీ కోశాధికారి బత్తుల మమత, గౌరవ సలహాదారులు నాగేశ్వరరావు, రాధా, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు అపర్ణ, హరీష్, జిల్లా కమిటీ సహాయ కార్యదర్శిలు భానుమతి, సైదాబీ, రమ్య , జిల్లా కమిటీ కోశాధికారి నాగ మల్లిక, జిల్లా కమిటీ ప్రత్యేక కార్యదర్శులు నాగేంద్ర, అచ్చారావు, మధు, నశ్రీన్, రాష్ట్ర కమిటీ మెంబర్స్ సిహెచ్ నాగమణి , ఎస్.కె జానీ బేగం , ఖమ్మం జిల్లా కమిటీ మెంబర్లు వసంత, కవిత, లక్ష్మి ,లలిత ,అనూష ,ఇందిరా, శైలజ, నిర్మల ,పద్మ, రెహానా, మహేష్, అనిల్, శ్రీలత, సీత, రమాదేవి, ముత్తమ్మ, వెంకటమ్మ ,రేష్మ ,షహనాజ్ ,సీతారాములు ,నాగరాజు ,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.




## తాజాగా ఉండాలంటే..

**మే. 25, తరంగాలు:**
ఈ ఎండలకు తాజా కూరగాయలు కూడా వడలిపోతున్నాయి. వాటిని తెచ్చుకొని నాలుగు రోజులు ఇంట్లో ఉంచుకుంటే మరింత పాడైతున్నాయి. ఫ్రిజ్‌లో నిల్వ చేసినా తాజాగా ఉండటం లేదు. ఈ పరిస్థితుల్లో కూరగాయల తాజాగా ఉంచుకోవడం ఎట్లా? అనే సందేహం ప్రతి ఇల్లాలికీ ఉన్నదే. ఈ సందేహం ఉన్న వారికోసం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ ఆథారిటీ ఆఫ్ ఇండియా కూరగాయల తాజాదనం కాపాడుకునేందుకు కొన్ని సూచనలు చేసింది. అవేమింటే.. కూరగాయలు, ఆకుకూరలు ఇంటికి తీసుకురాగానే.. ఆలస్యం చేయకుండా శుభ్రంగా కడగాలి. కడిగిన కూరగాయలు, ఆకుకూరలను వెంటనే ఫ్రిజ్‌లో పెట్టకూడదు. వాటిని ఉతికిన వస్త్రం, లేదా శుభ్రమైన పేపర్(న్యూస్ పేపర్ వాడకూడదు)తో తుడవాలి. ఆకుకూరల్లో నీరు ఎక్కువగా ఉంటుంది. కడినప్పుడు మిగిలి ఉండే నీటి వల్ల అవి పాడైపోతాయి. కాబట్టే ఆరేంత వరకు వాటిని బయటి వాతావరణంలోనే ఉంచాలి. నెట్ (వల)లాగా ఉండే సంచులు లేదా గాలి ప్రసరించే బ్యాగుల్లో పెట్టి ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి.



కూరగాయలను ప్లాస్టిక్ బ్యాగుల్లో, కంటెయినర్లలో పెట్టి ఫ్రిజ్‌లో ఉంచకూడదు. అధిక తేమ ప్రభావం వాటిపైనా పడితే పాడైపోతాయి. ట్రేలు, కంటెయినర్లపై మూతలు లేకుండా జాగ్రత్తపడాలి. వారానికి సరిపోయే కూరగాయలు తెచ్చి ఫ్రిజ్‌లోని అరలు నింపుతారు. ఇలా నింపడం వల్ల కూడా కూరగాయలు పాడైపోయే ప్రమాదముంది. గాలి సరిగా ప్రసరించకపోతే అడుగున ఉండిపోయిన కూరగాయలు పాడవుతాయి. వాటిలో పెరిగిన బ్యాక్టీరియా పై కూరగాయలకూ విస్తరిస్తుంది. కూరలు, పొదులు, వంటకాలనూ పాడుచేస్తుంది. అందుకే, వారానికి కాకుండా.. మూడు రోజులకు సరిపడా కాయగూరలు తెచ్చి, శుభ్రంగా కడిగి వాడుకోడం మేలు.